నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
19 ఫిబ్రవరి 2025
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# పోస్టల్ శాఖలో కొలువుల జాతర !

POSTCARD

भारतीय डाक
डाक सेवा जन सेवा
India Post
Dak Sewa Jan Sewa

*పదో తరగతిలో మంచి మార్కులు సాధించి ఉద్యోగం కోసం చూస్తున్నారా? కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులతో ఉద్యోగం చేయాలని ఉందా? ఉన్న ఊరిలో లేదా దగ్గరలో ప్రభుత్వ కొలువు చేయాలనుకుంటున్నారా అయితే ఈ ప్రకటన మీ కోసమే.. ఇటీవల పోస్టల్ శాఖ విడుదల చేసిన డాక్ సేవక్ పోస్టుల నోటిఫికేషన్. ఆ వివరాలు సంక్షిప్తంగా.....*

**మొత్తం ఖాళీలు**
**21, 413**




కేశవపంతుల వేంకటేశ్వరశర్మ

దేశవ్యాప్తంగా ఉన్న వివిధ పోస్టల్ సర్కిల్స్‌లో గ్రామీణ డాక్ సేవక్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- మొత్తం ఖాళీలు: 21, 413
- వీటిలో తెలంగాణ– 519, ఏపీలో–1215 ఖాళీలు ఉన్నాయి
- **పోస్టులు:** బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ (బీపీఎం), అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ (ఏబీపీఎం)/డాక్ సేవక్
- **జీతభత్యాలు:** బీపీఎం పోస్టుకు నెలకు రూ.12,000–29,380/-, ఏబీపీఎం/డాక్ సేవక్ పోస్టులకు నెలకు రూ. 10,000–24470/-

**ఎవరు అర్హులు ?**

- పదోతరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి. పదోతరగతిలో మ్యాథ్స్, ఇంగ్లిష్, లోకల్ లాంగ్వేజ్ తప్పని సరిగా చదివి ఉండాలి. దీనితోపాటు కంప్యూటర్ నాలెడ్జ్, సైకిల్ తొక్కడం వచ్చి ఉండాలి.
- **వయస్సు:** 18–40 ఏండ్ల మధ్య ఉండాలి.
- ఎస్సీ, ఎస్టీలకు ఐదేండ్లు, ఓబీసీలకు మూడేండ్లు, పీహెచ్‌సీ అభ్యర్థులకు పదేండ్లు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.



**ఎంపిక విధానం**

- అభ్యర్థులు పదోతరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా

**పోస్టుల వారీగా విధులు**

- బీపీఎం– ఈ పోస్టుకు ఎంపికైన వారు బ్రాంచ్ కార్యకలాపాలు పర్యవేక్షించాలి. దీనితోపాటు ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ వ్యవహారాలు చూసుకోవాలి. రికార్డుల నిర్వహణ, రోజువారి కార్యకలాపాలు సజావుగా సాగేలా ఉత్తరాలు పంపిణీ జరిగేలా చూసుకోవాలి. పోస్టల్ శాఖకు సంబంధించిన స్కీంలు, పథకాల మార్కెటింగ్ చూడాలి. టీమ్ లీడర్‌గా పోస్ట్ ఆఫీస్ బ్రాంచ్‌ను నడిపించాలి.
- ఏబీపీఎం– స్టాంపులు, స్టేషనరీ అమ్మకం, ఉత్తరాల పంపిణీ, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ సంబంధించిన డిపాజిట్లు, ఇతర లావాదేవీలను చూడాలి. బీపీఎం నిర్దేశించిన పనులు చేయాలి

**గ్రామీణ డాక్ సేవక్**

- ఉత్తరాల పంపిణీ, స్టాంపులు/స్టేషనరీ అమ్మకాలు, బీపీఎం, ఏబీపీఎం నిర్దేశించిన పనులు పూర్తిచేయాలి. పోస్టల్ బ్యాంక్ పనులు చేయాలి.

**నోట్:** ఈ పోస్టులకు ఎంపికైన వారు రోజుకు నాలుగైదు గంటలు పనిచేస్తే సరిపోతుంది. వీటితోపాటు ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్‌కు సంబంధించిన సేవలకుగాను ప్రత్యేకంగా ఇన్సెంటివ్ రూపంలో ప్రోత్సాహం ఇస్తారు. సంబంధిత కార్యాలయానికి అందుబాటులో నివాసం ఉండాలి.

**ముఖ్యతేదీలు**




- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మార్చి 3
- దరఖాస్తు సవరణలకు చివరితేదీ: మార్చి 6 నుంచి మార్చి 8 వరకు
- **వెబ్‌సైట్:** https:// indiapostgdsonline. gov.in